# తత్వ శాస్త్రం
## చిన్న పరిచయం

సృష్టి వాదం, భావ వాదం
భౌతిక వాదం, గతి తార్కిక భౌతిక వాదం
చారిత్రక భౌతిక వాదం, మార్క్సిస్టు జ్ఞాన శాస్త్రం


కపిలుడు


సోక్రటీస్


తేల్స్


బుద్ధుడు


హెరాక్లిటస్


డెమాక్రటస్


ప్లేటో


అరిస్టాటిల్


ఎపిక్యూరస్


లూక్రిటియస్


శంకరాచార్య


బ్రూనో


బేకన్


హాబ్స్


డెకార్ట్


స్పినోజా


లాక్


బైలీ


బర్కిలీ


హ్యూమ్


కాంట్


హెగెల్


ఫ్యూర్‌బా


మార్క్స్


ఎంగెల్స్

రంగనాయకమ్మ

# తత్వ శాస్త్రం
## చిన్న పరిచయం

## రంగనాయకమ్మ

**స్వీట్ హోమ్ పబ్లికేషన్స్**
76, లేక్-సైడ్ కాలనీ
(దుర్గం చెరువు దగ్గిర)
జూబ్లీ హిల్స్ పోస్టు
**హైదరాబాదు - 500 033**

**తత్వ శాస్త్రం**
చిన్న పరిచయం

పేజీలు : **232**
**[** రాయల్ సైజులో,
హార్డు బౌండుతో **]**

**ధర : 70 రూ.లు**

రచనా కాలం:
**2013 సెప్టెంబరు నించీ**
**2014 మార్చి వరకూ**

కంపోజింగ్ & పేజ్ మేకప్:
**ఎన్.రఘురామయ్య**

పుస్తకంగా,
మొదటి ముద్రణ: 2014 ఏప్రిల్

ముద్రణ:
**చరితా ఇంప్రెషన్స్**
1-19-1126/బి
ఆజామాబాదు ఇండస్ట్రియల్ ఏరియా,
హైదరాబాదు - 500 020
(ఫోన్: 040-27678411)

బైండింగ్:
**వై.వి.రెడ్డి బైండింగ్ వర్క్స్**
మూసారాంబాగ్, హైదరాబాదు - 36
(ఫోన్: 040-65162429)

ప్రతులకు:
**అరుణా పబ్లిషింగ్ హౌస్**
ఏలూరు రోడ్డు
విజయవాడ - 520 002
(ఫోన్: 0866 - 2431181)

రంగనాయకమ్మ అడ్రసు:
76, లేక్-సైడ్ కాలనీ
(దుర్గం చెరువు దగ్గర)
జూబ్లీ హిల్స్ పోస్టు
హైదరాబాదు - 500 033

# విషయ సూచిక

## ముందు మాట

1. కొన్ని పుస్తకాలు అర్ధం కావు! ........................ 10

2. తత్వ శాస్త్రం విసుగెత్తించే శాస్త్రం!................. 12

3. 'తత్వ శాస్త్రం' అంటే ఏమిటి?
ప్రకృతి శాస్త్రాలకూ,
తత్వ శాస్త్రానికీ, తేడా ఏమిటీ?...................... 16

4. సృష్టి వాదం, భావ వాదం ............................20

5. భౌతిక వాదం ..............................................24

6. భూమి తర్వాత మనుషులా,
మనుషుల తర్వాత భూమా? .......................25

7. 'సృష్టి కర్త' మీదా - 'విశ్వాత్మ' మీదా
వచ్చే ప్రశ్నలు, 'సహజ పదార్ధం'
మీద కూడా రావా? ........ 30

8. ప్రపంచాన్ని తెలుసుకోగలమా?.....................35

9. క్రీస్తు వెనకటి తత్వ వేత్తలు..........................40

10. ఆధునిక తత్వ వేత్తలు కూడా
సమాజాన్ని చూడరు .......... 44

11. మార్క్సు ఎంగెల్సుల్ని
ముగ్ధుల్ని చేసిన తత్వ వేత్తలు!......................52

**12.** 'పవిత్ర కుటుంబం' చరిత్ర ........................... 61

**13.** గతి తార్కిక భౌతిక వాదం ............................63

**14.** గతి తర్క నియమాలు ................................65

**15.** హెగెల్ చెప్పిన 1వ గతి తర్క నియమం:
**పరిమాణం మార్పుతో గుణం మార్పు**
(రాసి, వాసిగా) ............ 69

**16.** 'వైరుధ్యాల' విషయం ..................................75

**17.** హెగెల్ చెప్పిన 2వ గతి తర్క నియమం:
**వ్యతిరేకతల ఘర్షణా - ఐక్యతా**...................79

**18.** హెగెల్ చెప్పిన 3వ గతి తర్క నియమం:
'తిరస్కరణ యొక్కతిరస్కరణ'
**'అభావం యొక్క అభావం'**
(నెగేషన్ ఆఫ్ నెగేషన్)...................................82

**19.** హెగెల్ నియమాల్ని మార్క్సు ఎంగెల్సులు
ఎందుకు అంతగా ఇష్టపడ్డారు?.....................85

**20.** హెగెల్ నియమాలు సమాజానికి
ఎంత వరకూ పనికి వస్తాయి? .......................87

**21.** హెగెల్, తత్వ శాస్త్రాన్ని ఏలాడు! ...................93

**22.** ఆడ వాళ్ళు ఎంత చక్కటి
భౌతిక వాదులు! ..........................................95

**23.** హెగెల్, మార్క్సుకి గురువు కాలేడు!............98

**24.** హెగెల్ తర్కానికీ, మార్క్సు తర్కానికీ,
తేడా ఏమిటి? ................ 99

**25.** కమ్యూనిజం తర్వాత ఏమిటి? .................. 102

**26.** సమాజంలో, నిరంతర అభివృద్ధి,
హేతు విరుద్ధ అభివృద్ధి .............. 104

**27.** హెగెల్ భావాలు మరి కొన్ని....................... 106

**28.** "వాస్తవమైనదంతా హేతుబద్ధమే
హేతుబద్ధమైనదంతా వాస్తవమే!" ............... 112

**29.** తత్వ శాస్త్రం, ఉంటే మంచిదే,
లేకపోతే మరీ మంచిది!............................. 118

**30.** సరైన భౌతిక వాదం.................................... 121

**31.** స్థల, కాలాలు పదార్థాలేనా?
అవి ఉన్నాయా లేవా?............................... 125

**32.** పుల్లయ్యల, ఎల్లయ్యల
కాలక్షేపం తత్వాలు! .............. 131

**33.** మార్క్సిజం అంటే హెగెలిజమా?................ 136

**34.** గతి తర్కం గురించి **స్టాలిన్**...................... 139

**35.** గతి తర్కం గురించి **మావో**......................142

**36.** గుణం అంటే? రూపం అంటే?.................. 148

**37.** దారిద్ర్యం (గురించి) తత్వ శాస్త్రం
తత్వ శాస్త్ర దారిద్ర్యం................................. 154

**38.** 'మానవ చరిత్ర' గురించి ........................... 159

**39.** చారిత్రక భౌతిక వాదం ................................161

**40.** కార్మిక వర్గ విప్లవ నియంతృత్వం! ............. 164

**41.** 'దోపిడీ శ్రమ విభజన'
ఎలా మారాలి? ................... 169

**42.** కమ్యూనిస్టు సమాజంలో
మరి కొన్ని రద్దులు ......... 180

**43.** మార్క్సిస్టు జ్ఞాన శాస్త్రం!............................. 187

**44.** మార్క్సిజం పట్టని మార్క్సిస్టులు! ................ 192

**45.** యుగ యుగాల మకిలితో వున్న
కార్మిక వర్గం .............. 197

**46.** 'స్థితి'ని బట్టి చైతన్యం!............................ 204

**47.** పరస్పర విరుద్ధ తత్వ శాస్త్రాలు!..................207

**48.** ఇంకా చూడాలి ......................................... 212

★ **కొన్ని తత్వశాస్త్ర పుస్తకాలు** ........ 225

★ **పదాల సూచిక (ఇండెక్స్)** ........ 227

★

# ముందు మాట

**'త**త్వ శాస్త్రం' మీద నాకు ఎప్పుడూ ఆసక్తి రాలేదు. గతంలో ఆ పుస్తకాలు చదవలేదని కాదు. చదివేది చక్కగా అర్థమవుతూ వుంటే, అందులో ఏమైనా మంచి విషయం ఉంటే, అది తప్పకుండా నచ్చుతుంది. చదివేది అర్థం కాకపోతే అందులో మంచి వుందో లేదో, ఏది ఎంత ఉందో తెలిసే అవకాశం ఉండదు. తత్వ శాస్త్ర వ్యాసాలు నేను గతంలో ఎలా చదివానో గానీ, "అది దండగ, టైమ్ వేస్ట్" అనే అభిప్రాయం తోనే ఉండే దాన్ని. ఇప్పుడు ఆ అభిప్రాయం పూర్తిగా మారిందని కాదు.

అర్నెల్ల కిందట, అనుకోకుండా ఒక తత్వ శాస్త్రం వ్యాసాల పుస్తకం చేతిలో పడితే చదివాను. అది కాస్త అర్థమైంది. చాలా కోపం వచ్చింది. "పోనీ ఈ తత్వ శాస్త్రం సంగతేమిటో కొంచెం చూద్దాం. చూడకుండా వదిలెయ్యడం ఎందుకు?" అని ఇంట్లో ఉన్న తత్వ శాస్త్ర వ్యాసాల పుస్తకాల కోసం వెతికితే ఏడెనిమిది వరకూ దొరికాయి. వాటి మీద పెన్సిల్‌తో నేనే గతంలో రాసి పెట్టుకున్న వ్యాఖ్యానాలు కొన్ని కనపడ్డాయి. ఒక పుస్తకం మీద, "చదివాను, అర్థమైతే ఒట్టు!" అని ఉంది. ఇంకో పుస్తకం మీద, "దీన్ని మళ్ళీ ముట్టుకోవద్దు సుమా! తెలివిగా బతకాలి!" అని ఉంది. ఇంకో పుస్తకం మీద, "పోగొట్టుకునే కాలం వెనక్కి రాదు" అని ఉంది. మిగతా పుస్తకాల మీద కూడా అలాంటి కోపం రాతలే ఉన్నాయి. ఒక్క పుస్తకం మీద మాత్రమే "ఇది కొంచెం బాగుంది పాపం" అని ఉంది. నా గుండె ఆగినంత పనయింది.

ఆ పుస్తకాలన్నీ చదవాలని కదా తీశాను? ఇప్పుడేం చెయ్యాలి? గతంలో సరిగా అర్థం చేసుకోలేక అలా రాశానేమో! ఇప్పుడు చదవనా వద్దా? చదవక్కర లేని పుస్తకాలకు అలమార్లలో మాత్రం చోటు ఎందుకు? ఈ సారి జాగ్రత్తగా ఒళ్ళు దగ్గిర పెట్టుకుని చదవాలి, చదువుతాను అనుకున్నాను.

ఒక పూటంతా ఆలోచించి, పుస్తకాల మీద వున్న పాత రాతలన్నీ రబ్బరుతో చెరిపేసి, చెరగని వాటిని పెన్నుతో కొట్టేసి, ఆ గుప్పెడు పుస్తకాల్నీ దగ్గిర పెట్టుకున్నాను. ప్రతీ పుస్తకం లోనూ, ఆ రచయిత, ఆ పుస్తకం రాయడం కోసం చదివిన పుస్తకాల లిస్టు ఉంది. ఆ లిస్టులు చూస్తే, ఇంకో 10 పుస్తకాల దాకా అత్యవసరంగా కావలసి వచ్చింది. నాలుగు రోజుల్లో అవీ దొరికాయి. కావలసిన డిక్షనరీలూ ఉన్నాయి ఇంట్లో.

ఆ తత్వ వ్యాసాలు, తత్వ వేత్తలు రాసిన అసలు రచనలు కావు. అసలు రచనల్ని చదివిన వారు, ఆ రచనల సారాంశాల్ని రాసిన ఇంగ్లీషు వ్యాసాలకు తెలుగు అనువాదాలు అవి. నిజానికి, ఆ తెలుగు అనువాదాలన్నీ సంస్కృత మయాలు!

ఏ పుస్తకం తెరిచినా, ప్రతీ పేజీ దగ్గిరా డిక్షనరీని సహాయం అడగ వలిసిందే. చదువుతూ మధ్యలో ఏదైనా పని పడి, పుస్తకం మూసి, మళ్ళీ ఒక గంట తర్వాత తెరిస్తే, చదివింది ఎక్కడి దాకా జరిగిందో అంతుపట్టదు. బాగా వెనక్కి పోయి చదివేసిన పేజీలే మళ్ళీ చదవడం మొదలు పెడితే, అవి కొత్త పేజీల్లాగే ఉంటాయి. అందులో ఏదీ చదివేసినట్టు తోచదు. మూడో సారి చదివినా, ఏడో సారి చదివినా అలాగే ఉంటాయి. 'సమస్య' అంతా భాషదే కాదు. అసలు, 'విషయమే' అలాంటిది. రాసిన పద్ధతే అలాంటిది.

ఏ పుస్తకం తీసినా, ప్రతీ పేజీ దగ్గిరా, "కార్మిక ప్రజలూ, విద్యార్థులూ చదవవలసిన రాతలా, భాషలా ఇవి!" అని ఆశ్చర్యపడవలసి వచ్చేది. ఒక పుస్తకం పూర్తి చేసినప్పుడల్లా, "దీని అట్ట మీద అప్పుడెప్పుడో రాసుకున్న మాటలు అనవసరంగా చెరిపేశానే!" అనిపించేది. మళ్ళీ మళ్ళీ "టైం వేస్ట్! టైం వేస్ట్!"

"జీవితం అతి చిన్నది", "నాకు మిగిలి వున్న జీవితం ఎంత! దాన్ని ఇలా ఖర్చు పెడతానా?", "నా చిన్న జీవితాన్ని నేను దండగ చేసుకోను" అని, చేతికి ఎలా వస్తే అలా రాసేశాను. కావాలంటే మళ్ళీ చెరిపేద్దాం, మళ్ళీ కొట్టేద్దాం గానీ, ముందు అయితే రాసెయ్యవలిసిందే - అనుకుంటూ అలా రాసేశాను. అప్పటికి నా కోపం కొంత తగ్గింది.

ఆ పుస్తకాల పఠనం ప్రారంభించే ముందు, తత్వ శాస్త్రం గురించి ఏదో రాయాలనే అభిప్రాయం నాకు అస్సలు లేదు. ఊరికే, ఆ శాస్త్రంలోకి కాస్సేపు తొంగి చూద్దాం - అనే కుతూహలం తప్ప అప్పుడు అంత కన్నా ఏమీ లేదు.

నాలుగైదు వారాలు గడిచాకే నా కోసం నేను నోట్సు రాసుకోవడం మొదలు పెడితే, క్రమంగా అది ఇలా తయారైంది.

ఈ తత్వ శాస్త్రంలో ఉన్నంత మంది రచయితలు, ఏ ఇతర శాస్త్రాల్లోనూ ఉండరేమో అనిపిస్తోంది, అది నిజమో కాదో గానీ.

అనువాద రచయితలు, కొందరు, ఏ తత్వ వేత్త మాటలైనా చూపించేటప్పుడు, అక్కడక్కడా అసలు మాటల పక్కన బ్రాకెట్లలో, ఆ మాటల అర్థాలు ఇస్తారు. అందరూ కాదు, ప్రతి చోటా కాదు. సారాంశాలు చెప్పేటప్పుడు, ఎవరికి ఎలా అర్థమైతే అలా చెపుతారు. ఒకరు చెప్పినట్టు ఒకరు చెప్పరు. 'పిల్లి'కి, 'మార్జాలం' అనే అనువాదం ఒకరు చేస్తే, 'బిడాలం' అనే అనువాదం ఇంకొకరు ఇస్తారు. నిజం చెప్పకోవాలంటే, అనువాదకులకు కూడా కత్తి మీద సాము ఇది. అనువాదకులు కూడా చాలా హింసపడి వుంటారు ఈ అనువాదం పనుల్లో.

ఈ పుస్తకంలో వున్న చాప్టర్లలో, అక్కడక్కడా నేను చూపించిన కొటేషన్ల గురించి ముఖ్యంగా చెప్పాలి. కొటేషన్లలో కొన్నిటిని యధాతథంగా ఉంచాను. కొన్నిటిని, వాటిలో మాటల్ని కొంచెం తేలిక చేసే పద్ధతిలో ఇచ్చాను. వాటిలో, అవసరమైన చోట్ల దీర్ఘాలూ, విభక్తులూ, కామాలూ, వంటివి కూడా చేర్చాను. ఆ మార్పులు లేకపోతే, అవి సరిగా అర్థం అయ్యే ప్రశ్నే లేదు.

ఈ పుస్తకం చదవవలసిన పాఠకులు శ్రామిక వర్గ స్త్రీ పురుషులూ, విద్యార్థులూ. ఈ పాఠకుల్నే నేను దృష్టిలో పెట్టుకున్నాను. ఈ పాఠకుల కోసం పుస్తకాలు చాలా తేలికైన పద్ధతిలో ఉండాలి. లేకపోతే, రాసి ప్రయోజనం ఉండదు.

ఇది, క్రీస్తు పూర్వం నించీ ఈ నాటి వరకూ వున్న తత్వాలను పరిచయం చేసే చిన్న ప్రయత్నం మాత్రమే, అంతే.

ఈ పుస్తకం రాయడం కోసం నేను చదివిన పుస్తకాల లిస్టు అంతా, ఈ పుస్తకానికి చివర్లో ఉంది. వాటిల్లో చాలా పుస్తకాలు షాపుల్లోనో, లైబ్రరీల్లోనో, దొరికేవే. కొన్ని పుస్తకాలైనా తప్పకుండా చదవాలి. కావాలంటే, వాటి అట్టల మీద ఎవరి అభిప్రాయాలు వాళ్ళు రాసుకోవచ్చు. కానీ స్వంత పుస్తకం అయితేనే ఆ సౌకర్యం ఉంటుంది.

'తత్వ శాస్త్రం' అంటే ఏమిటో, దాని చరిత్ర ఏమిటో, బొత్తిగా తెలీకుండా ఉండడం ఎందుకు? ఎంతో కొంత తెలుసుకోవడం మంచిది కదా? దాన్ని చెవిని పడనివ్వకుండా ఇన్నాళ్ళూ నేను చేసిన తప్పు కొంచెం దిద్దుకున్నాను. తత్వ శాస్త్రంతో కొంచెం పరిచయం తప్పకుండా అవసరం. అది సమాజానికి ఎంత అవసరమో తెలుస్తుంది.

**రంగనాయకమ్మ**
3-2-2014

[1-A]

# 1. కొన్ని పుస్తకాలు అర్థం కావు!

మనం ఏదైనా ఒక పుస్తకం చదివేటప్పుడు, అది సరిగా అర్థం కావడం లేదంటే, ఆ అర్థం కాకపోవడానికి, కనీసం 4 కారణాలుంటాయి. ఆ కారణాలన్నీ ఒకే సందర్భంలో ఉంటాయని కాదు. అర్థం కాని ఒక సందర్భంలో, ఏదైనా ఒక్క కారణమో, రెండు కారణాలో, ఉండొచ్చు.

**ఆ 4 కారణాలూ ఏమిటంటే:**

**1. పుస్తకం రాసిన రచయిత, "నిజం కాని" విషయాన్ని చెప్పడానికి ప్రయత్నించడం:** రచయిత, 'దేవుడి' గురించి చెప్పడానికి (రాయడానికి) ప్రయత్నిస్తాడనుకుందాం. కానీ 'దేవుడు' అనేది, 'ప్రకృతిలో లేని' విషయం. అది, 'నిజం కాని' విషయం. అది ఒక నమ్మకం మాత్రమే. లేదా, ఒక ఊహ. అది తర్కంగా చెప్పడానికి వీలు కాని విషయం. భక్తుడు, దేవుణ్ణి ఎంత గట్టిగా నమ్ముతూ వున్నా, ఎంత సామర్థ్యంతో చెప్పబోయినా, దాన్ని రుజువులతో సహా వివరించలేడు. ప్రకృతిలో సహజంగా లేని, వాస్తవం కాని విషయాల్ని, ఎంత సరిగా చెప్పాలని ప్రయత్నించినా, ఆ చెప్పే మనిషి దాన్ని ఇంకో మనిషికి అర్థం అయ్యేటట్టు చెప్పడం సాధ్యం కాదు. ఆ వినే (లేదా, చదివే) మనిషి కూడా, కేవలం విశ్వాసంతో మాత్రమే ఉండే భక్తుడైతే, అతనికి మొదటి భక్తుడు చెప్పేది (రాసేది), సరిపోతుంది. భక్తులకు కావలసిన మహిమలే, విశ్వాసాలే, ఆ పుస్తకంలో ఉంటాయి కాబట్టి, అలాంటి పుస్తకాల విషయంలో, "ఈ పుస్తకం అర్థం కావడం లేదే" అనే ప్రశ్న భక్తులెవ్వరికీ రాదు. తర్కంతో అర్థం చేసుకోవాలని ప్రయత్నించే వాళ్ళకే భక్తి పుస్తకాలతో, "అర్థం కావడం లేదే" అనే సమస్య వస్తుంది.

దేవుడి విషయమే కాదు, ప్రకృతిలో లేని ఏ విషయం మీద చెప్పినా, రాసినా, దాన్ని అర్థం అయ్యేటట్టు చెయ్యడం సాధ్యం కాదు. కావాలంటే, దాన్ని వినే వాళ్ళూ, చదివే వాళ్ళూ, దాన్ని నమ్మడమే చెయ్యాలి. కానీ, 'నమ్మడం' అనేది, 'అర్థం చేసుకోవడం' కాదు. కాబట్టి, చదివే పుస్తకం అర్థం కాకపోవడానికి ఒక కారణం, ఆ "విషయంలోనే ఉన్న లోపం."

**2. చెప్పే విషయం నిజమైనదే అయినా, దాన్ని సరిగా తెలియకుండా చెప్పడం:** చెప్పే విషయం వాస్తవమైనదే; అది ఒక సైన్సే. జంతు శాస్త్రమో, వృక్ష శాస్త్రమో, ఖగోళ శాస్త్రమో, అలా అది ఒక శాస్త్రమే. కానీ దాన్ని సరిగా తెలియని మనిషి, దాన్ని గురించి గ్రంథం రాస్తే, ఆ గ్రంథం ఆ సైన్సుని అర్థమయ్యేటట్టు చెయ్యదు. అంటే ఆ రచయిత, తనకు తెలియని విషయాన్ని ఇతరులకు తెలిసేటట్టు చెప్పలేడు. అతను ఆ సైన్సుని రాసిన ప్రయత్నం, ఎలాంటి ఫలితాన్ని ఇస్తుందంటే, ఆ పుస్తకం చదివే మనిషి, దాన్ని రాసిన మనిషి గురించి, "ఈయన చెప్పాలనుకుంటున్నది ఏమిటో ఈయనకి బొత్తిగా తెలీదు" అని బాగా అర్థం చేసుకునేలా చేస్తుంది.

**3. రాసిన మనిషికి విషయం బాగా తెలుసు; కానీ రాయడం రాదు:** రాసేటప్పుడు, వరసా వాయీ ఉండాలి. తర్కం ఉండాలి. అన్నీ ఆ రచయితకి తెలుసు గానీ, రాయలేడు. విషయం బాగా తెలిసిన మనిషి, అదే విషయం

ఎందుకు రాయలేడు? - ఎందుకంటే, నోటితో చెప్పడం వేరూ, దాన్ని రాయడం వేరూ. ఎదురు బొదురుగా మాట్లాడుకునే టప్పుడైతే, వినే వాళ్ళు తమ సందేహాలు అడుగుతూ ఉండ డమూ, చెప్పే మనిషి వెంట వెంటనే జవాబులు చెబుతూ ఉండడమూ, జరుగుతాయి. వినే వాళ్ళకి ఆ విషయం ఎక్కడి కక్కడ తేలిగ్గా అర్థమవుతూవుంటుంది. కానీ, దాన్నే రాసే టప్పుడైతే, వినే వాళ్ళకి వచ్చే సందేహాల్ని రాసే మనిషే ఊహించుకుంటూ, సందేహాలు తీరే లాగ రాయాలి. అంతే కాదు, రాసేటప్పుడు, భాష ఒక సమస్య. మాట్లాడేటప్పుడైతే, పుస్తకాల భాష ఉండదు. రాసేటప్పుడు, చాలా మంది రచయితలు, 'పండిత భాష' రాయడానికి ప్రయత్నిస్తారు. రాయడం అంటే అలాగే ఉండా లేమో అనుకుంటారు. 'ఉండాలేమో' కాదు, 'అలా ఉండి తీరాలి' అనుకుంటారు. అదే ఎక్కిస్తారు కాయితాల మీద.

కమ్యూనిస్టు సిద్ధాంత పుస్తకాల్లో దేన్ని చదివినా, చాలా మంది, "అబ్బ, ఏం మాట లివి? అర్థం కావేం?" అంటారు. ఆ పుస్తకాల్లో ఉండే "భూస్వామీ, బూర్జువా" లాంటి మాటల గురించి కాదు. జనాల చెవులకు అవి కొత్త మాటలే అయినా, వాటిని ఒక్కసారి పరిచయం చేస్తే అవి తెలిసి పోతాయి. వాటితో సమస్య రాదు. అసలు సమస్య, "అనుమిద జ్ఞానం, నిగమానోపపత్తి..." లాంటి పండిత తెలుగుతో! ఇలాంటి మాటలు ఒకటో, రెండో, ఐదో, కాదు. పేజీల నిండా, వాక్యాలకు వాక్యాలే అలా సాగిపోతూ ఉంటాయి. పుస్తకం తెరిచాక ఐదారు పేజీల లోపలే అర్థం కాని నలభ య్యారు మాటలు చదవాల్సి వస్తే, చదివే వాళ్ళు నీరుగారిపోతారు. తొమ్మిదో పేజీ కూడా దాట కుండా పుస్తకం మూసేసి నెమ్మదిగా పక్కన పెట్టేస్తారు. కానీ పుస్తకం మీద ప్రేమని అణుచు కోలేక దాన్ని మళ్ళీ తీసి తెరిస్తే, మూడో పేజీ దగ్గరే మూసేసి, దాన్ని ఇంకో పక్కకి, ఇంకాస్త దూరంగా విసుగ్గా పడేస్తారు. ఇక మళ్ళీ ఆ ఆసక్తి పోతుంది. పుస్తకాన్ని క్షమించమంటారు. రాత తేలిగ్గా లేకపోతే, ఎంత ఆసక్తితో పుస్తకం పట్టుకునే మనిషికైనా ఆ గతి తప్పదు. ఇక ఆ మనిషికి, ఆ పుస్తకంలో ఉన్న విషయం తెలిసేది ఎలాగ?

సిద్ధాంత పుస్తకాల్లో భాష, చదివే మనిషి తలలోకి, మంచి నీళ్ళు తాగినంత తేలిగ్గా వెళ్ళిపోతూవుండాలి. పుస్తకంలో విషయం, చదివే మనిషి కోసం. అంతేగానీ రాసే మనిషి పాండిత్య ప్రదర్శన కోసం కాదు. రాసే మనిషికి ఆ దృష్టి లేకపోతే, ఆ పుస్తకంలో ఎంత మంచి విషయం ఉన్నా అది నిరుపయోగం అయి పోదా? 'అయిపోదా' కాదు, అయిపోయి తీరుతుంది.

**4. చదివే వ్యక్తి గ్రహింపు స్థాయి అతి తక్కువగా ఉండడం:** పుస్తకంలో మంచి విషయం ఉంటుంది. భాష తేలిగ్గా ఉంటుంది. రాయడం చక్కగా ఉంటుంది. అంతా తార్కికంగా, సందేహాలు తీరుస్తూ సాగుతూ ఉంటుంది. అయినా, చదివే మనిషి దాన్ని అర్థం చేసుకోడు. దానికి కారణం, అతని లోపమే. చదివే మనిషికి తరుచుగా పుస్తకాలు చదివే అలవాటు లేకపోవడం, చేతిలో ఉన్న పుస్తకంలో విషయం మీద ఆసక్తి లేకపోవడం, అన్నిటినీ మించిన బద్ధకం - అలా ఎన్నెన్నో లోపాలు ఉంటాయి. ఇలాంటి సందర్భాల్లో, తప్పు పాఠకులదే అవుతుంది, రచయితది కాదు. - ఈ రకంగా పుస్తకాలు అర్థం కాకపోవ డానికి, ఇవీ ఆ 4 కారణాలూ. ★

# 2. తత్వ శాస్త్రం విసుగెత్తించే శాస్త్రం!

'పుస్తకాలు' అంటే, కథలూ నవలలూ అయితే, ఎలా రాసినా అవి అర్థం కాకపోవడం ఉండదు. ఒక వేళ ఏదైనా కథ అర్థం కాక పోయినా, దాని వల్ల కొంప మునగదు. సిద్ధాంత వ్యాసాలతోనే సమస్య. అవి కూడా ఏదైనా ప్రకృతి సైన్సుని చెప్పే వ్యాసాలైతే, భాష కాస్త తేలిగ్గా ఉంటే, వాటి తోటీ సమస్య రాదు. అసలు సమస్య, తత్వ గ్రంథాలతో! పుస్తకం మొహం మీద "తత్వ శాస్త్రం" అని కనపడగానే "ఇది మన కోసం కాదులే, పండితుల కోసంలే" అనిపిస్తుంది. ఆ "తత్వం" అనే మాటే మొదట చాలా భయపెడుతుంది. ఆ మాట కాకుండా దానికి బదులు కాస్త తేలికైన ఇంకో మాట ఏదీ దొరకదా ఆ శాస్త్రానికి?

"వాడి తత్వం అదేలే" అని మనం ఎప్పుడైనా అనుకునే మాటలు గుర్తుచేసుకుంటే, "తత్వశాస్త్రం" గురించి మరీ అంత జడుసుకో నక్కరలేదేమో. జడుసుకోకపోయినా, 'తత్వం' అనే మాట మనకి (పోనీ నాకు) అస్సలు బాగుండదు. అదేదో "మతం మాట" లాగ అనిపిస్తుంది. పోనీ, ఆ పేరు నచ్చకపోయినా, ఆ పుస్తకం తెరిచి దాని లోపలికి వెళ్తే, అది నిజంగా అర్థమైతే, "తత్వశాస్త్రం అంటే ఇంతేనా!" అనిపించాలి కదా? కానీ అలా అనిపించదు. పైగా, "అబ్బా, ఇందెందుకులే" అనిపిస్తుంది.

ఏ తత్వ గ్రంథాలూ చదవకపోయినా, ఇక్కడా అక్కడా రోజూ వినే సూక్తుల్ని బట్టి, తత్వాలంటే మన అభిప్రాయాలే తత్వాలు - అనుకోవచ్చు నిజంగా.

వీధి అరుగుల మీద చుట్టలు కాల్చుకుంటూ కూర్చుని ఎడాపెడా మాట్లాడుకునే పుల్లయ్యల, ఎల్లయ్యల మాటలు ఉంటాయే, అవన్నీ తత్వాల కిందకి చేరేవే. ఎల్లయ్య, పుల్లయ్యతో, "ఒక నదిలో రెండు సార్లు స్నానం చెయ్యలేం బావా! నీళ్ళు ఎప్పుడూ ముందుకు పోతూనే ఉంటాయిగా?" అంటే, అది గొప్ప తత్వ సూక్తి. ఇళ్ళల్లో ఒక అమ్మమ్మ, నాయనమ్మతో, "శివుడాజ్ఞ లేందే చీమైనా కుట్టదు వొదినా" అంటే, అది ఇంకో గొప్ప తత్వ సూక్తి!

మన చుట్టూ బైట, చెట్లూ పుట్టలూ, కొండలూ కోనలూ, సూర్యుడూ చంద్రుడూ, మబ్బులూ ఆకాశం, కాకులూ చిలకలూ, కుక్కలూ నక్కలూ - ఎన్నెన్నో ఉంటాయి కదా? వాటన్నిటి తోటీ మనం కూడా కలిసి ఉన్నది, 'ప్రకృతి'. అదే 'ప్రపంచం'. అందులోనే ఉన్నాం మనం. మనుషులం అందరం, రక రకాల శ్రమ సంబంధాల తోటీ, కుటుంబ సంబంధాల తోటీ, బతుకుతూ వుంటామే, అది 'మనుషుల సమాజం'. సమాజం అంతా ప్రకృతిలోనే ఉంటుంది కదా?

మనుషుల్లో ప్రతి ఒక్కరికీ ప్రపంచం గురించీ, అందులో ఉన్న సమాజం గురించీ, ఏవో అభిప్రాయాలు చిన్నప్పటి నించీ తయారై ఉంటాయి. ప్రపంచం గురించి అయితే, "ప్రపంచాన్నంతా దేవుడే సృష్టించి పాలిస్తున్నాడు" అనీ; సమాజం గురించి అయితే, "ఈ సమాజం మహా పవిత్రమైనది" అనీ; ఇలాంటి అభిప్రాయాలెన్నో ఏర్పడే ఉంటాయి. తల్లి దండ్రుల వల్లా, బైటి వాళ్ళ వల్లా, బడికి పోతే అక్కడి పాఠాల వల్లా, మనసుకి చుట్టుకునే అభిప్రాయాలే అవన్నీ. వాటిల్లో కొన్ని సరైనవీ ఉంటాయి, కొన్ని తప్పులవీ ఉంటాయి. (తప్పువే ఎక్కువనుకోండి.) ఒక మనిషికి వయసు పెరుగుతూ, ఇతర అనుభవాలు

కలుగుతూవుంటే, చిన్నప్పటి అభిప్రాయాలు కొంత కొంత మారుతూవుండొచ్చు; లేదా, చిన్నప్పటివే మరింత గట్టిపడుతూ అయినా ఉండొచ్చు.

ఒక ఊళ్ళో వెయ్యి మంది మనుషులు ఉన్నారంటే, ఆ వెయ్యి మందికీ వెయ్యి రకాల అభిప్రాయాలు ఉండవు. అందరికీ ఒకే రకం అభిప్రాయమో, లేదా రెండు మూడు రకాలో ఉంటాయి.

'ప్రకృతి' గురించి, ఆ వెయ్యి మందికీ, "దేవుడు ఉంటాడు" అనే అభిప్రాయం ఉంటే, అది ఒక తత్వం. లేదా, ఆ వెయ్యి మందిలో ఇద్దరికి, "దేవుడు ఉండడు" అనే అభిప్రాయం ఉంటే, అది ఇంకో తత్వం. లేదా, ఆ ఇద్దరిలో ఒకరికి, "దేవుడు ఉంటాడో లేడో మనకేం తెలుస్తుంది? అది మనం తెలుసుకోగలమా? అదంతా మన కెందుకసలు?" అనే అభిప్రాయం ఉంటే, అది మూడో తత్వం.

అలాగే 'సమాజం' సంగతి కూడా. "ఈ సమాజం గొప్పది. చాలా గొప్పది. ఇది ఇలాగే ఉండాలి" అనే అభిప్రాయం, ఒక తత్వం. "ఈ సమాజం ఏడిసినట్టుంది. దీన్ని తగల బెట్టాలి. జలాదో యే దునియా" అనేది, ఇంకో తత్వం. "ఈ సమాజంలో మంచీ ఉంది, చెడ్డా ఉంది. రెండూ నిజమే గానీ, దీన్ని ఇంకోలా మార్చినా, ఆ వచ్చే ఇంకో సమాజం మాత్రం మళ్ళీ ఇలా తయారవదా? చెడ్డ లేకుండా మంచి ఉంటుందా అసలు?" అనేది మూడో తత్వం. కొన్ని తత్వాలు, ఇటు కాస్తా, అటు కాస్తా, ఉంటాయి. ఇంకా ఎలాంటి అభిప్రాయాలు పుట్టినా, ఆ 3 తత్వాల్లోనే ఏదో ఒక దాంట్లోకి చేరవలిసిందే.

ఒక పుస్తకం మొహం మీద "తత్వ శాస్త్రం" అని చదవగానే అది "గొప్ప సత్యం" అనీ, "గొప్ప సైన్సు" అనీ, అర్థం కాదు. ఆ పుస్తకంలో ఉన్నది సరైనదీ కావచ్చు, పనికి మాలినదీ కావచ్చు, కాస్త ఇటూ అటూగా ఉన్నదీ కావచ్చు. అది ఎలాంటి తత్వం అయితే, అలాంటి వాదనతోనే అది ఉంటుంది. సరైన దానికి సరైన వాదం, తప్పు దానికి తప్పు వాదం, ఇటూ అటూ దానికి ఇటూ అటూ వాదం.

ఏ విషయం గురించైనా తప్పు భావాలు ఎందుకు ఉంటాయంటే, అసలు నిజాలు తెలియని కాలంలో అందరికీ తప్పు భావాలే ఉంటాయి. "భూమి, సూర్యుడి చుట్టూ తిరుగుతోంది" అనే సరైన విషయం తెలియని రోజుల్లో, "సూర్యుడే భూమి చుట్టూ తిరుగుతున్నాడు" అనే తప్పు భావమే అందరికీ ఉండేది కదా? అది ఎవరి తప్పూ కాదు. కానీ, ఆ అభిప్రాయం మాత్రం తప్పే. అయితే, తర్వాత కాలంలో కొందరు సైంటిస్టులు అసలు నిజాన్ని గ్రహించి, "సూర్యుడు కాదు తిరిగేది, భూమే తిరుగుతోంది" అని, పాత తప్పుని బైట పెడితే, మత సంస్థల పెద్దలు ఏం చేశారు? సైంటిస్టులు శాస్త్ర జ్ఞానంతో కనిపెట్టిన నిజం విని ఆనందంతో ఆ సైంటిస్టుల్ని అభినందించడం గాక, వాళ్ళని సజీవ దహనాలు చేశారు. ఎందుకు? అలాంటి నిజాలు బైటపడుతూ వుంటే, ప్రజలు క్రమంగా, మత పెద్దలు చెప్పే తప్పుడు బోధనల్ని నమ్మడం మానేస్తారు కదా? ప్రజలు ఎప్పుడూ పాత రకం గానే, తప్పు భావాలతో ఉండడం వల్ల, మతాల పెద్దలకి ఏవో లాభాలు ఉన్నాయన్నమాట! వాళ్ళ లాభాలే వాళ్ళకి ముఖ్యం గానీ, అసలు నిజాలు వాళ్ళకి అక్కర లేదన్నమాట! వాళ్ళ లాభాల కోసం, సూర్యుడే భూమి చుట్టూ తిరగాలి. సైంటిస్టు బ్రూనో, "సూర్యుడి చుట్టూ భూమే తిరుగుతోంది" అన్న మాట మార్చుకోనందుకు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Tatva+Sastram+Chinna+Parichayam**

* * *